ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 26.03.2025 సమయం:12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. మనదేశంలో సామాజిక భద్రత సౌకర్యాలు అందుకునే కార్మికుల సంఖ్య గణనీయంగా పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ తెలియజేసింది.
2. మయన్మార్‌లో మెరుగవుతున్న పరిస్థితిపై విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి జూలీ బిషప్ తో నిన్న న్యూఢిల్లీలో చర్చలు జరిపారు.
3. ఈదుల్ ఫితర్ పండుగ సందర్భంగా దేశవ్యాప్తంగా ఉన్న 32 లక్షల మంది పేద ముస్లింలకు ప్రత్యేక కిట్లను పంపిణీ చేసేందుకు బిజెపి మైనారిటీ మోర్చా సౌగత్-ఎ-మోదీ అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది.
4. ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ సాయంత్రం ఏడున్నరకు గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆడుతుంది.

------------------------------------

## ILO - SOCIAL SECURITY

మనదేశంలో సామాజిక భద్రత సౌకర్యాలు అందుకునే కార్మికుల సంఖ్య

గణనీయంగా పెరిగిందని అంతర్జాతీయ కార్మిక సంస్థ ఐఎల్ఓ తెలియజేసింది. 2021 లో 24.4% మంది కార్మికులకు సామాజిక భద్రత ఉండేదని అది ఇప్పుడు 2024లో 48.8 శాతానికి రెట్టింపు అయిందని తెలిపింది. ఈ సందర్భంగా ఐ ఎల్ ఓ 2024-26 ప్రపంచ సామాజిక భద్రత నివేదికను ఉటంకిస్తూ కేంద్ర కార్మిక ఉపాధి శాఖ మంత్రి మన్ సుఖ్ మాండవీయ కార్మికులకు సామాజిక భద్రతా పథకాలను అందించడంలో వచ్చిన ప్రగతి గురించి వివరించారు. ప్రభుత్వం దేశంలో యువజనులకు నైపుణ్యాలు పెంచి వారిని సాధికారులను చేసేందుకు కట్టుబడి ఉందని, వారి ప్రతిభ అంతర్జాతీయంగా ప్రభావం చూపేలాగా చర్యలు తీసుకుంటామని ఆయన అన్నారు. బడ్జెట్ అనంతర వేబినర్లలో భాగంగా ప్రజలపై పెట్టుబడి అనే అంశం పై డాక్టర్ మాండవీయ మాట్లాడారు 2014-2024 సంవత్సరాల మధ్య 17 కోట్ల 10లక్షల ఉద్యోగాల కల్పన జరిగిందని, గత ఏడాది కాలంలోనే 4 కోట్ల 60 లక్షల ఉద్యోగాలు లభించాయని చెప్పారు. నిరుద్యోగం రేటు 2017-18 లో 6% నుంచి 2023-24 3.2 శాతానికి తగ్గిందని మహిళ కార్మికుల భాగస్వామ్యం 22 శాతం నుంచి 40.3 శాతానికి పెరిగిందని కూడా మాండవీయ తెలియజేశారు.

**NSD**

---------------------------

**JAISHANKAR- JULIE BISHOP**

మయన్మార్‌లో వేగంగా అభివృద్ధి చెందుతున్న పరిస్థితిపై దృష్టి సారిస్తూ విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్, ఐక్యరాజ్యసమితి ప్రధాన కార్యదర్శి ప్రత్యేక ప్రతినిధి జూలీ బిషప్ నిన్న న్యూఢిల్లీలో చర్చలు జరిపారు. బిషప్ ప్రస్తుతం మన దేశ పర్యటనలో

ఉన్నారు. గత సంవత్సరం ఏప్రిల్‌లో, ఐక్యరాజ్యసమితి ఉన్నత కార్యదర్శి ఆంటోనియో గుటెర్రెస్ బిషప్‌ను మయన్మార్‌కు తన ప్రత్యేక రాయబారిగా బిషప్ ను నియమించారు. 2021 ఫిబ్రవరి 1న మయన్మార్ లో జరిగిన తిరుగుబాటులో సైన్యం అధికారాన్ని చేజిక్కించుకున్నప్పటి నుండి ప్రజాస్వామ్య పునరుద్ధరణకు డిమాండ్ చేస్తూ మయన్మార్ లో విస్తృత హింసాత్మక నిరసనలు జరుగుతున్నాయి. మనదేశం, చైనా, బంగ్లాదేశ్‌తో గల సరిహద్దుల్లోని అనేక కీలక వాణిజ్య కేంద్రాలను ప్రభుత్వ ప్రతిఘటన శక్తులు ఇప్పటికే స్వాధీనం చేసుకున్నాయి. మయన్మార్, భారత్ కు గల వ్యూహాత్మక పొరుగు దేశాలలో ఒకటి. కాగా ఇది ఉగ్రవాద ప్రభావిత నాగాలాండ్, మణిపూర్‌తో సహా అనేక ఈశాన్య రాష్ట్రాలతో 1,640 కిలోమీటర్ల పొడవైన సరిహద్దును పంచుకుంటుంది.

**NSD**

---------------------------

**AIIMS**

మన దేశం తొలిసారిగా స్వదేశీ మాగ్నెటిక్ రెసొనెన్స్ ఇమేజింగ్ (MRI) యంత్రాన్ని అభివృద్ధి చేసింది. దీనిని అక్టోబర్ నాటికి న్యూఢిల్లీలోని అఖిల భారత వైద్య విజ్ఞాన సంస్థ (AIIMS)లో పరీక్షార్థం ఏర్పాటు  చేయనున్నారు. 80-85 శాతం పరికరాలు ప్రస్తుతం దిగుమతి చేసుకుంటున్నందున, చికిత్స ఖర్చులను, దిగుమతి చేసుకున్న వైద్య పరికరాలపై ఆధారపడటం తగ్గించే లక్ష్యంతో ఈ యంత్రాన్ని అబివృద్ధి చేశారు. ఈ సందర్భంగా న్యూఢిల్లీలోని AIIMS డైరెక్టర్ ఎం. శ్రీనివాస్ విలేకరులతో మాట్లాడుతూ....

--------- బైట్ శ్రీనివాస్ ---------

**NSD**

---------------------------

**FADNAVIS - USIBC**

ముంబై దేశ ఆర్థిక శక్తికి కేంద్రమని, డేటా సెంటర్లు, స్టార్టప్‌లు, ఆవిష్కరణలు పెట్టుబడులలో మహారాష్ట్ర దేశాన్ని ముందుండి నడిపిస్తోందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ అన్నారు. టెక్నాలజీ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఫిన్‌టెక్ రంగాలలో ప్రపంచ పెట్టుబడిదారులకు మహారాష్ట్ర ఇష్టమైన పెట్టుబడి గమ్యస్థానంగా మారిందని ఆయన అన్నారు. యునైటెడ్ స్టేట్, ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యుఎస్ఐబిసి) 50వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని నిన్న ముంబైలో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఫడ్నవీస్ మాట్లాడారు. 2025 మే నెలలో ముంబైలో జరగనున్న ప్రపంచ శ్రవణ దృశ్య వినోద సదస్సు (వేవ్స్)లో పాల్గొనాలని ఆయన అమెరికన్ వ్యవస్థాపకులు, పెట్టుబడిదారులను ఆహ్వానించారు. మన దేశ వినోద ప్రపంచపు కళ, సృజనాత్మకత ప్రతిభను ప్రపంచానికి చూపడానికి ఇది ఒక సువర్ణావకాశమని ఫడ్నవీస్ అన్నారు. అమెరికా, భారత్ పరిశ్రమల వృద్ధిలో గత 5 దశాబ్దాలుగా యుఎస్ ఇండియా బిజినెస్ కౌన్సిల్ (యుఎస్ఐబిసి) గణనీయమైన కృషి చేసిందని ఆయన అన్నారు. రెండు దేశాలలోని పరిశ్రమల మధ్య సహకారాన్ని సులభతరం చేయడంలో కౌన్సిల్ కీలక పాత్ర పోషిస్తోందని, భారతదేశం ప్రపంచంలో మూడవ అతిపెద్ద పెట్టుబడి గమ్యస్థానంగా ఉందని ఫడ్నవీస్ చెప్పారు.

**NSD**

---------------------------

**BJP - SAUGAT-E-MODI**

ఈదుల్ ఫితర్ పండుగ ముందు దేశవ్యాప్తంగా ఉన్న 32 లక్షల మంది పేద ముస్లింలకు ప్రత్యేక కిట్లను పంపిణీ చేసేందుకు బిజెపి మైనారిటీ మోర్చా సౌగత్-ఎ-మోదీ అనే ప్రచార కార్యక్రమాన్ని చేపట్టింది. పేద ముస్లిం కుటుంబాలు ఎటువంటి ఇబ్బందులు పడకుండా ఈ పండుగను జరుపుకునేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా బిజెపి మైనారిటీ మోర్చా జాతీయ అధ్యక్షుడు జమాల్ సిద్ధిఖీ ఆకాశవాణితో మాట్లాడుతూ......

**----------- సౌండ్ బౌట్ సిద్ధిఖీ -------------**

పవిత్ర రంజాన్ మాసం, ఈద్, గుడ్ ఫ్రైడే, ఈస్టర్, వైశాఖి, నౌరుజ్, ఉగాది, గుడి పడవ వంటి భారత నూతన సంవత్సరాది పండుగల సందర్భాలలో, మైనారిటీ ఫ్రంట్ సౌగత్-ఎ-మోదీ ప్రచార కార్యక్రమం ద్వారా అవసరమైన వారికి సహాయం అందిస్తారని అన్నారు. ఈ ప్రచారంలో భాగంగా, 32 వేల మంది మైనారిటీ మోర్చా కార్యకర్తలు దేశవ్యాప్తంగా ఉన్న 32 వేల మసీదులోని పేదలను కలుసుకుని సహాయం అందిస్తారని అన్నారు.

**NSD**

---------------------------

**REV. GUJARAT - UCC**

గుజరాత్ లో ఉమ్మడి పౌర స్మృతిని అమల్లోకి తీసుకువచ్చారు. ఉత్తరాఖండ్ తర్వాత మన దేశంలో ఉమ్మడి పౌరస్మృతి అమలు చేస్తున్న రెండవ రాష్ట్రం

గుజరాత్ అయిందని ఆ రాష్ట్ర న్యాయశాఖ మంత్రి రిషికేష్ పటేల్ తెలియజేశారు. రాష్ట్రంలో ప్రజలందరికీ సమాన న్యాయం కల్పించేందుకు ఏక్ భారత్ శ్రేష్ఠ భారత స్ఫూర్తితో ఈ పౌర స్మృతిని అమలు చేస్తున్నట్లు మంత్రి చెప్పారు. న్యాయ ప్రక్రియను వేగవంతం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం రాజ్ కోట్, సూరత్, వడోదర జిల్లా కేంద్రాల్లో మూడు కొత్త వివాద పరిష్కార తీర్పు సంఘాలు ఏర్పాటు చేస్తోందని మున్సిపాలిటీలు పంచాయితీల కేసులను ఈ తీర్పు సంఘాల్లో పరిష్కరిస్తారని ఆయన తెలియజేశారు.

**NSD**

---------------------------

**DAY IPL CRICKET**

ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో భాగంగా ఈ రోజు గౌహతిలోని బర్సపర క్రికెట్ స్టేడియంలో రాజస్థాన్ రాయల్స్ జట్టు, కోల్‌కతా నైట్ రైడర్స్ తో ఆడుతుంది. ఈ మ్యాచ్ సాయంత్రం ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది. కాగా నిన్న అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోడీ స్టేడియంలో జరిగిన మ్యాచ్‌లో పంజాబ్ కింగ్స్ జట్టు, గుజరాత్ టైటాన్స్ ను 11 పరుగుల తేడాతో ఓడించింది.

**NSD**

---------------------------

**IMD WEATHER**

జమ్మూ కాశ్మీర్, లడఖ్‌లలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ (IMD) సూచించింది. జమ్మూ కాశ్మీర్, లడఖ్, హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, కర్ణాటక తీరప్రాంతం, కేరళ, మాహేలోని కొన్ని చోట్ల ఉరుములతో కూడిన

గాలివానలు కురుస్తాయనిని IMD తెలిపింది. రానున్న రెండు రోజుల్లో దేశ వాయువ్య ప్రాంతాలలో గరిష్ట ఉష్ణోగ్రతలు 2 నుండి 3 డిగ్రీల సెల్సియస్ వరకు పెరిగి, ఆ తరువాత 3 నుండి 5 డిగ్రీల సెల్సియస్ వరకు తగ్గుతాయని వాతావరణ శాఖ పేర్కొంది. గరిష్ట ఉష్ణోగ్రత 39 డిగ్రీల సెల్సియస్, కనిష్ట ఉష్ణోగ్రత 18 డిగ్రీల సెల్సియస్ వరకు ఉండే అవకాశం ఉందని తెలియజేసింది.

**NSD**

---------------------------

**CHHATTISGARH- MAOISTS SURRENDERED**

ఛత్తీస్‌గఢ్‌లోని సుక్మా జిల్లాలో ఈరోజు తొమ్మిది మంది మావోయిస్టులు పోలీసు, సీఆర్పీఎఫ్ అధికారుల సమక్షంలో లొంగిపోయారు. వీరిలో 6 మంది మహిళా మావోయిస్టులు కూడా ఉన్నారు. ఈ మావోయిస్టులపై 26 లక్షల రూపాయల రివార్డు ఉంది. లొంగిపోయిన మావోయిస్టులు అనేక హింసాత్మక సంఘటనలలో నిందితులుగా ఉన్నారు.

**NSD**

---------------------------

**SHUKLA:ANJALI MP-I**
**26.03.2025**
**FADNAVIS - USIBC**

Maharashtra Chief Minister Devendra Fadnvis has said that Mumbai is the country's financial powerhouse and Maharashtra state is leading the country in data centers, startups, innovation and investment. He said, Maharashtra has become a favorite investment destination for world investors in the field of technology, information technology, fintech sectors.

Mr Fadnvis was speaking at a special conference organized to mark the 50th anniversary of the United State India Business Council (USIBC) in Mumbai yesterday. He further invited to American entrepreneurs and investors to participate in the World Audio Visual Entertainment Summit (WAVES) which will be held in Mumbai in the month of May 2025. CM Fadnvis said that this is a golden opportunity to showcase the art, creativity and talent of India's world of entertainment to the world. He further said the US India Business Council (USIBC) has made a significant contribution in the last 5 decades in the growth of industries in America and India. The Council is playing a vital role to facilitate cooperation between industries in both the countries. India is the third largest investment destination in the world. Both countries entrepreneurs are eager to invest in US and Indian Markets. Maharashtra is the highest investment destinations in the country and contributes a large share to the country's gross domestic product. Maharashtra has broken its own record in foreign direct investment and has become a favorite destination for foreign investors

**BHAVANA/MUMBAI/MAIL/0717**

**SHUKLA MP-I 26.03.2025**

**JAISHANKAR- JULIE BISHOP**

External Affairs Minister S Jaishankar and UN Secretary General's special envoy Julie Bishop held talks in New Delhi yesterday focusing on the fast-unfolding situation in Myanmar. Bishop is currently on a visit to India. In April last year, UN Secretary-General Antonio Guterres appointed Bishop as his special envoy on Myanmar. Myanmar has been witnessing widespread violent protests demanding the restoration of democracy since the military seized power in the coup on February 1, 2021. The resistance forces have already captured many key trading points along the borders with India, China and Bangladesh. Myanmar is one of India's strategic neighbours, and it shares a 1,640 kilometre-long border with a number of northeastern states, including militancy-hit Nagaland and Manipur.

**CB/PTI/0712**

**SHUKLA:ANJALI MP-I**

**26.03.2025**

**REV. GUJARAT - UCC**

Gujarat will become the second state in the country to implement the Uniform Civil Code (UCC) after Uttarakhand. The State Law Minister Rushikesh Patel said this in the state assembly yesterday. More from our correspondent:

**[V/C - APARNA]**

***State law minister Rushikesh Patel said the decision to implement UCC is a step towards ensuring equal justice for all the people of the state and realizing the concept of Ek Bharat Shreshtha Bharat. In this direction, the state government has formed a high-level committee under the chairmanship of Justice Ranjana Desai to evaluate and draft a Uniform Civil Code (UCC) for the state. The committee invited suggestions from residents, socio political organizations , the deadline of submitting the suggestions has been extended till April 15, 2025 to ensure more people's participation in law making. Aparna Khunt//Akashvani News//Ahmedabad***

**APARNA/AHMEDABAD/MAIL/0700**

**SHUKLA MP-I 26.03.2025**

**IMD WEATHER**

The India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Jammu and Kashmir and Ladakh today. IMD Predicted, thunderstorm accompanied with gusty winds and lightning at isolated places over Jammu and Kashmir, Ladakh, Himachal Pradesh, Punjab, Coastal Karnataka, South Interior Karnataka and Kerala and Mahe. According to IMD, a gradual rise in maximum temperatures by two to three degree celcius over plains of Northwest India during next two days and fall by three to five degree celcius thereafter. The maximum temperature is likely to hover around 39 degrees Celsius with the minimum temperature at around 18 degrees Celsius.

**AKSHIT/0650**

**SB::ABHISHEK DP-I**

**26.03.2025**

**BJP - SAUGAT-E-MODI**

The BJP Minority Morcha has launched the Saugat-e-Modi campaign,

aiming to distribute special kits to 32 lakh underprivileged Muslims across the country ahead of Eid. The initiative seeks to ensure that poor Muslim families can celebrate the festival without any hardship. Talking to Akashvani News, national president of the BJP Minority Morcha, Jamal Siddiqui, outlined the campaign's broader vision, stating that during the holy month of Ramadan and upcoming occasions like Eid, Good Friday, Easter, Vaisakhi, Nauruz and Indian New Year, the Minority Front will reach out to those in need through the Saugat-e-Modi campaign. He said that, as part of the campaign, 32 thousand Minority Morcha workers will collaborate with 32 thousand mosques nationwide to reach the needy.

**(BYTE : Jamal Siddiqui)**

Yesterday, BJP National General Secretary and incharge of Minority Morcha Dushyant Kumar Gautam distributed kits under the Saugat-e-Modi campaign in the presence of Mr Siddiqui at Hazrat Nizamuddin area in the national capital.

**<>DIWAKER/ANUPAM/1007 HRS**

**SB** **DP-II**

**26.03.2025**

**DAY IPL CRICKET**

In the IPL T20 Cricket today, Rajasthan Royals will lock horns with Kolkata Knight Riders at the Barsapara Cricket Stadium in Guwahati. The match will begin at 7:30 PM.

Yesterday, the Punjab Kings defeated the Gujarat Titans by 11 runs at the Narendra Modi Stadium in Ahmedabad. Chasing a target of 244 set by Punjab Kings, Gujarat Titans made 232 for 5 in the stipulated twenty overs. Sai Sudharsan was the top scorer for Gujarat Titans with 74, while Jos Buttler made 54 runs, and Sherfane Rutherford scored 46 runs. For Punjab Kings, Arshdeep Singh scalped two wickets, while Marco Jansen and Glenn Maxwell each took a wicket. Earlier, put in to bat, Punjab Kings posted 243 runs for the loss of five wickets in the stipulated 20 overs.

**PAYAL/NET/1017 HRS**

**SB::ABHISHEK** **DP-I**

**26.03.2025**

**CHHATTISGARH- MAOISTS SURRENDERED**

Nine Maoists have surrendered in the Sukma district of Chhattisgarh today. These include 6 women Maoists. A reward of 26 lakh rupees was declared on these Maoists. Maoists, who have surrendered today, were involved in many major incidents. The Maoists surrendered in the presence of the senior officers of police and CRPF.

**VIKALP SHUKLA/ RAIPUR/ MAIL 1144 HRS**

**SB** **DP-II**

**26.03.2025**

**WILDFIRES - KOREA**

At least 18 people have been killed and 19 injured as South Korea's wildfires continue to ravage the country's southeast. According to the latest numbers from the Ministry of the Interior and Safety, more than 23,000 people have been evacuated and hundreds of structures damaged, with strong winds fuelling the blaze. Several heritage cultural sites have also been affected, including a 1,300-year-old Buddhist temple that was destroyed, while other national treasures are being relocated. Thousands of firefighters and about 5,000 military personnel have been deployed to contain multiple blazes, including helicopters from the US military stationed in Korea. About 17,000 hectares of forest have also been destroyed, making the fires the third largest in South Korea's history in terms of area. In a statement, acting president Han Duck-soo said the fires are rewriting the record books for the worst wildfires in Korea's history.

The wildfires first broke out last week in Sancheong County, in the country's southeast, but have now spread to the neighbouring cities of Uiseong, Andong, Cheongsong, Yeongyang and Yeongdeok

**PAYAL/NET/1023 HRS**

**AIIMS**

India has developed its first indigenous Magnetic Resonance Imaging (MRI) machine, set to be installed at the All India Institute of Medical Sciences (AIIMS), New Delhi, by October for trials. The move aims to reduce treatment costs and reliance on imported medical devices, as 80-85

percent of equipment is currently imported.

Talking to reporters, the Director of AIIMS New Delhi, M Srinivas, said that this initiative will help various companies and institutions make necessary changes and ensure that the country has the best equipment in the world.

**[S/B- SRINIVAS - AIIMS -14 SECS ]**

**ILO - SOCIAL SECURITY:** India's social security coverage has seen a significant rise. According to International Labour Organization (ILO), India's social security coverage has doubled from 24.4 percent in 2021 to 48.8 percent in 2024. Citing the ILO World Social Security Report 2024-26, Union Minister for Labour and Employment Mansukh Mandaviya highlighted the progress made in expanding social security benefits across the workforce. He emphasized the government's commitment to skilling and empowering India's youth, ensuring that their talent makes a global impact. Dr Mandaviya was speaking at the post-budget webinar on 'Investing in People.' Highlighting employment initiatives, Mr Mandaviya revealed that 17.1 crore jobs were created between 2014 and 2024, with 4.6 crore generated in the past year alone. He said, the unemployment rate has declined from 6 percent in 2017-18 to 3.2 percent in 2023-24, while female workforce participation has seen a notable increase from 22 percent to 40.3 percent. Mr Mandaviya attributed these achievements to the government's progressive policies aimed at fostering economic growth and social security.